ఘనంగా స్వామి వివేకానంద జయంతి

జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వివిధపార్టీల నాయకులు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివేకానంద జీవితం ఆదర్శమని, నేటి తరానికి స్ఫూర్తి అని పలువురు ఆయన సేవలను కొనియాడారు.

\- సాక్షి నెట్‌వర్క్


భువనగిరి : వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న యువ టీం సభ్యులు


సంస్థాన్ నారాయణపురంలో..


మోత్కూరు: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ..


భూదాన్‌పోచంపల్లి : వివేకానంద చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



ఆత్మకూరు(ఎం) లో..


గుండాల : రామారంలో..


చౌటుప్పల్ : తంగడపల్లిలో ..


రాజాపేట : రఘునాథపురంలో..


రాజాపేట : నేస్తం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో..


భువనగిరి రూరల్ : వీరవెల్లిలో..


మోత్కూరు : బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో...


రామన్నపేట : బోగారంలో వివేకానంద విగ్రహానికి నివాళులర్పిస్తున్న పీవీ శ్యామ్‌సుందర్


వలిగొండ : లోతుకుంటలో వివేకానంద విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు


బొమ్మలరామారం : మేడిపల్లిలో..

వివేకానందుడి జీవితం యువతకు స్ఫూర్తిదాయకం


వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బూర నర్సయ్యగౌడ్, గంగిడి మనోహర్‌రెడ్డి

చౌటుప్పల్ : వివేకానంద జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. మండల పరిధిలోని పీపల్‌పహాడ్ గ్రామంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన వివేకానందుడి విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు, యువతకు వివేకానందుడి జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో వివేకానందుడి విగ్రహం ఉందంటే ఆ గ్రామం సన్మార్గంలో పయనిస్తుందని అర్థమన్నారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ తెలంగాణ సహ కార్యదర్శి గణపురం రాజేశ్వర్‌రెడ్డి, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ ఏనుగు సుధాకర్‌రెడ్డి, టెలికాం అడ్వయిజరీ మెంబర్ రమనగోని శంకర్, సర్పంచ్ చీరిక రాజిరంగారెడ్డి, ఎంపీటీసీ జ్యోతి జంగయ్య, ఉపసర్పంచ్ రాఘవేంద్రగౌడ్, కొంతం అనంతరెడ్డి, యాదయ్య, బత్తుల కృష్ణ పాల్గొన్నారు.

ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోవాలి

భువనగిరి: లక్ష్మీ నర్సింహస్వామి ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. గిగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లక్ష్మీ నర్సింహ స్వామి ప్రమాద బీమాపై పట్టణంలోని ఎంఎస్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏడాదికి రూ. 150లు చెల్లిస్తే ప్రమాద బీమా కింద రూ. 5 లక్షలు చెల్లిస్తారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సంప్రదాయాలను కాపాడాలి

తుర్కపల్లి: సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ. శ్యాంసుందర్ రావు అన్నారు. మండలంలోని పడాల విద్యాసంస్థల ఆవరణలో శుక్రవారం పీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీని నిర్వహించారు. అనంతరం గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, మాధరిచంద్రలక్ష్మి, సర్పంచ్‌లు వనతిశ్రీనివాస్, జక్కుల శ్రీవాణి వెంకటేశ్, రాఘవుల నరేందర్, మాదిరెడ్డి సు భాష్‌రెడ్డి, కొక్కొండ లక్ష్మీనారాయణ, ఆకుల రమేశ్, సైదులు, శ్రీనివాస్, పెండెం నర్సింహులు, నరేందదర్, శత్రునాయక్, రాజు, చాందుపాషా తదితరులు పాల్గొన్నారు.

మర్రి జయశ్రీకి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

మోత్కూరు : మోత్కూరుకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మర్రి జయశ్రీకి సావిత్రీబాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవాల్లో భాగంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె అవార్డును అందుకున్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

వలిగొండ : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నిర్వహించిన మండల స్థాయి భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రాదారి మల్లేశం, సుక్క రాం చంద్రమ్, సింగారపు వెంకటేశ్వర్లు, మొగిలిపాక స్వామి, చేగూరి నగేష్, కృష్ణ, యాదయ్య, నర్సింహ, మల్లేశం, రవి, లింగ స్వామి పాల్గొన్నారు.

గెలుపోటములు సహజం

సంస్థాన్ నారాయణపురం: క్రీడా పోటీల్లో గెలుపోటములు సహజమని జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, ఎస్ఐ రాఘవేంద్ర అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, దోనూరు జైపాల్‌రెడ్డి , శివరాత్రి కవితాసాగర్, ధనవంత్‌రెడ్డి, రాజు, గాలయ్య, పాపయ్య, దోనూరు శేఖర్‌రెడ్డి, శీను నాయక్, భిక్షం, సత్తయ్య, యాదిరెడ్డి, బొడ్డుపల్లి గాలయ్య, ముత్యాలు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శ్రీకాంత్

భువనగిరి రూరల్ : యువజన కాంగ్రెస్ భువనగిరి మండల అధ్యక్షుడిగా కనుకుంట్ల శ్రీకాంత్‌ను నియమిస్తూ శుక్రవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు అవైజ్ చిస్తీ , కాకనూరి మహేందర్, పడిగెల ప్రదీప్, చి వెంకటేష్, మహేష్, బాబురావు, బాలస్వామి, నోముల తరుణ్, లకావత్ సురేష్ పాల్గొన్నారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలు

మోత్కూరు : తాటిచెట్టు పైనుంచి జారిపడి ఓ గీత కార్మికుడికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని సదర్శాపురం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. సదర్శాపురం గ్రామానికి చెందిన కమ్మగాని నర్సయ్య అనే గీత కార్మికుడు తాటిచెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడ్డాడు. దీంతో అతడికి తీవ్రగాయాలైనట్లు ఆ సంఘం నాయకులు రాచకొండ బాలరాజుగౌడ్ తెలిపారు. మెరుగైన వైద్యం కోసం నర్సయ్యను హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

అలిశెట్టి ప్రభాకర్‌కు నివాళి


ప్రభాకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మోత్కూరు : మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో శుక్రవారం విప్లవ కవి అలిశెట్టి ప్రభాకర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాషా చైతన్య సమితి కార్య నిర్వాహక అధ్యక్షులు కోమటి మత్స్యగిరి, బయ్యని రాజు, సజ్జనం మనోహర్, చిలకమర్రి బాబుచారి, కోమటి జనార్దన్, సజ్జనం నాగేందర్, కుమారస్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

మోత్కూరు : మోత్కూరులోని పెద్దమ్మ తల్లి దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఆలయంలో ప్రత్యే పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పారునంది లక్ష్మణమూర్తి శర్మ అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలతో గద తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మన్నె భీమయ్య, కార్యదర్శి కోమటి మత్స్యగిరి, ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ప్రతినిధులు నాగయ్య, జనార్దన్, నర్సయ్య, సత్యనారాయణ, సుంకయ్య, సతీష్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

● ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి


భువనగిరిటౌన్ : కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరిటౌన్ : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బీబీనగర్, భువనగిరి మండలాలకు చెందిన 130మందికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన సాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను తప్పక అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీఓ అమర్‌నాథ్, జెడ్పీ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, భువనగిరి ఎంపీపీ నరాల నిర్మాలవెంకటస్వామి, తహసీల్దార్ అంజిరెడ్డి, పాశం శివానంద్, గడ్డం బాల్‌రెడ్డి, కైరంకొండ వెంకటేశం, కూర వెంకటేశం, తంగళ్లపల్లి శ్రీవాణి పలువురు నాయకులు తదతరులు పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఖదీమ్ జామియా ఇస్లామియా అరేబియా స్కూల్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. మైనార్టీల అభ్యున్నతికి విద్య, ఉద్యోగ రంగాల్లో 4శాతం రిజర్వేషన్లు కల్పించామన్నారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇక్బాల్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ కాజీమ్ అహ్మద్, కోశాధికారి మహమ్మద్ రహీముద్దీన్ గౌరవాధ్యక్షులు మహమ్మద్ ముస్తాక్‌చౌదరి, మహమ్మద్ అత్తావుర్ రహమాన్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ ముస్తఫాఖాద్రీ, కార్యదర్శులు, మహమ్మద్ ఇక్బాల్, అబ్దుల్ గఫార్ చౌదరి, కమిటీ సలహాదారు ముహమ్మద్ ఉస్మాన్ చౌదరి, ముహమ్మద్ సలాహుద్దీన్, ముహమ్మద్ అమీరుద్దీన్ చౌదరి, ముహమ్మద్ రెహ్మాన్ షరీఫ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు కాపాడాలి

భువనగిరి : సంస్కృతి, సంప్రదాయలను కాపాడాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో స్థానిక భువనగిరి ఖిలా వద్ద కైట్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. త్వరలోనే భువనగిరి ఖిలా పై రోప్‌వే పనులు ప్రారంభిస్తామన్నారు. అనంతరం ఖిలా అభివృద్ధిపై ఎల్ అండ్ టీ బృందం సభ్యులతో మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మి, సెంట్రల్ ఆఫ్ భువనగిరి అధ్యక్షుడు ఫకీర్ కొండల్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు బాలాజీ, మల్లేశం, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఉపాధ్యాయులు

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అనంతరం వేములకొండకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను కలిసి గ్రామంలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కలిసిన వారిలో వాకిటి అనంతరెడ్డి, బుర్ర నర్సింహ, సుక్క ముత్యాలు, కర్ణాకర్, వెంకటేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కూడార్పై మహోత్సవం


రామన్నపేట : కూడార్పై ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

వలిగొండ : మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం కూడార్పై ఉత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి మోహన బాబు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ స్వామి, సిరిపురం గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయాల్లో శుక్రవారం కుడార్పై(గంగాళ ప్రసాదం సమర్పణ) ఉత్సవాలను కనులపండువగా నిర్వహించారు. రామన్నపేటలో మహిళలు కుంకుమార్చన పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పూజారులు రవికుమార్, గోపిచార్యులు, ఆలయాల చైర్మన్లు లవనం ఉపేందర్, రాపోలు స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోదాదేవి కల్యాణం

రాజాపేట : మండల కేంద్రంలోని శ్రీ రమాసహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం గోదాదేవి కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యే పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బెజుగం సంతోష్, నెమిల కేదారి, పెంట సత్యనారాయణ, నంగునూరి ప్రభాకర్, కృష్ణమూర్తి, పులిగిల్ల నర్సింహులు, రాపోలు రామచంద్రారెడ్డి, బల్ల భద్రినారాయణ, దామోదర్, బిర్రు సుదర్శన్, బెజుగం రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని జనగాం, గుజ్జ గ్రామాల్లో శుక్రవారం అయోధ్య శ్రీరాముడి అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శంకరానందాస్వామి, సర్పంచ్ కలమ్మ, నాగరాజు, భిక్షులు తండ శ్రీనివాస్, ఐతరాజు స్వామి, విగ్నేష్, ఎదుటి తిరుమల్లేష్, వెంకట్‌రెడ్డి, రాంచరణ్, అశోక్, నర్సింహ, జంగయ్య, అంజయ్య, భాస్కర్, తిరుమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని చిన్నలక్ష్మాపూర్ గ్రామంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను శుక్రవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ స్వప్నమల్లేశం, మహేందర్‌రెడ్డి, పాచయ్య, పులిగిల్ల స్వామి, భూపాల్‌రెడ్డి, రాజు, అగభూషి పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామంలో శుక్రవారం అయోధ్య శ్రీరాముడి అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్, ఉపసర్పంచ్ దాసిరెడ్డి శ్రవన్‌కుమార్‌రెడ్డి, ఆలయచైర్మన్ రాపోలు స్వామి, రాపోలు రమేష్, దంతూరి యాదగిరి,కట్ట దశరథరెడ్డి, ఏళ్ల సంజీవరెడ్డి, డి.వెంకటరమణారెడ్డి, అంజయ్య, మార్కయ్య, నరేష్, వెంకటేష్, వెంకటేశ్వర్లు, జంగయ్య పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో సంక్రాంతి సంబరాలు



భువనగిరి : సంప్రదాయ దుస్తుల్లో కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్ విద్యార్థులు


భూదాన్‌పోచంపల్లి : లిటిల్‌ఫ్లవర్ స్కూల్‌లో..


చౌటుప్పల్ : పతంగులతో చందన హైస్కూల్ విద్యార్థులు


భువనగిరి : ముగ్గులు వేస్తున్న గాయత్రి జూనియర్ పాఠశాల విద్యార్థినులు

భువనగిరి : పట్టణంలోని శ్రీ గాయత్రి బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సింగనబోయిన మల్లేశం, అధ్యాపకులు వేణురెడ్డి, శ్రీకాంత్, శ్రవణ్‌కుమార్, నగేష్, స్టీఫేన్, ప్రసన్న, పట్టాభీ, నవీన్, శంకర్, మౌనిక, రమేష్ పాల్గొన్నారు. కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్లో సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అఖిల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని లిటిల్‌ఫ్లవర్ స్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చెరుకు లింగస్వామి, ఉపాధ్యాయులు కళావతి, వరలక్ష్మి, శృతి, ఉమా, అర్పిత, కుసుమాంజలి, భాగ్యలత, వెన్నెల, సంధ్యారాణి, ధనలక్ష్మి, స్వప్న, స్పందన, సౌజన్య, భానుచంద్రిక, కీర్తన, భావనా, ముబిన్, సోని పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి హైస్కూల్, చందన స్కూల్, గాయత్రి హైస్కూల్‌లలో శుక్రవారం సంక్రాతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కృష్ణవేణి స్కూల్ డైరెక్టర్లు గుత్తా గోపాల్‌రెడ్డి, గుత్తా కవిత, ప్రిన్సిపల్ చందన, గాయత్రి స్కూల్ చైర్మన్ బండారు మయూర్‌రెడ్డి, కరస్పాండెంట్ భీమిడి సుభాష్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఆంజనేయులు, చందన స్కూల్ ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే


వంగపల్లిలో రైతు వేదికను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట రూరల్: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని వంగపల్లి గ్రామంలో రైతు వేదిక ప్రారంభించారు. అనంతరం చిన్నకందుకూరు, బాహుపేట, తాళ్లగూడెం గ్రామాల్లో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని కృషి చేస్తుందన్నారు. యాదగిరిగుట్ట మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయాధికారి అనురాధ, ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, ఏఓ రాజేష్ కుమార్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గొల్ల, కురుమలకు గొర్రెలు పంపిణీ చేయాలని వినతి

యాదగిరిగుట్ట: జిల్లాలో డీడీలు తీసిన గొల్ల,కురుమలకు నగదు బదిలీ ద్వారా వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దయ్యాల నర్సింహ, మద్దెపురం రాజు అన్నారు. జీఎంపీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను ఉన్ని గొంగడి బహూకరించి, వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఖాతాలో నగదు జమ చేసి 8 నెలలుగా గొర్రెల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ, ఉపాధ్యక్షులు బుడుమ శ్రీశైలం, సహాయ కార్యదర్శులు జోగు శ్రీనివాస్, కొండె శ్రీశైలం, ఎల్లముల సత్యనారాయణ, బుగ్గ చంద్రమౌళి, జిల్లా కమిటీ సభ్యులు గుండెబోయిన స్వామి, తెల్దారి మల్లేష్, జెట్ట చిరంజీవి, కసరబోయిన చంద్రయ్య, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం

● ఎమ్మెల్యే మందుల సామేల్


మాట్లాడుతున్న మందుల సామేల్

మోత్కూరు : పేదలకు రెడ్‌క్రాస్ సొసైటీ చేస్తున్న సేవలు అభినందనీయమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పట్టణంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ లక్ష్మీనర్సింహారెడి, వైస్‌చైర్మన్ దిడ్డి బాలాజీ, డివిజన్ చైర్మన్ సద్ది వెంకట్‌రెడ్డి, జిల్లా డైరెక్టర్లు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఎన్.చారి, మోత్కూరు మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు ఓ.సత్యనాథ్, మెట్టు మంగేష్, జిల్లా అధ్యక్షుడు బీసు మత్స్యగిరి, ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి, ప్రతినిధులు అనిల్ చేపూరి, ప్రసాద్, ఎండీ.హైమద్, భాస్కరాచారి, నవీన్, లోడె నగేష్, పైళ్ల సోమిరెడ్డి, రామచంద్రు, కరుణాకర్‌రెడ్డి, నాగార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని బుజిలాపురం గ్రామంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహ రెడ్డి, మండల శాఖ ప్రధాన కార్యదర్శి మెట్టు మంగేష్, ఉపాధ్యక్షులు ముప్ప వెంకట్‌రెడ్డి, ఎస్.ఎన్.చారి, చేపూరి అనిల్, అంజయ్య, ఉపేందర్, స్పందన, డాక్టర్ హేమంత్‌కుమార్, జయశ్రీ పాల్గొన్నారు.

ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు


భువనగిరిటౌన్ : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను పట్టణంలోని రహదారి బంగ్లాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ జెడ్పీచైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఎంపీపీ నరాల నిర్మల, పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేశం, నాయకులు తంగళ్లపల్లి రవికుమార్, చిక్కుల వెంకటేశం, బీసుకుంట్ల సత్యనారాయణ, బెండ శ్రీకాంత్, జహంగీర్, కోట స్వామి ఉన్నారు.

రామన్నపేట : ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సుభాష్ సెంటర్‌లో కేక్‌కట్ చేసి స్వీట్లు పంచారు. ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దీన్, నాయకులు రామిని రమేష్, ఆకవరపు మధుబాబు, మోటె రమేష్, మహ్మద్‌జానీ, గురుకు శివ, వెంకటేశం, ఎండీ అక్రం, నాజర్, బషీరుద్దౌలా, కేశవదాసు వెంకటేశం , సాల్వేరు లింగం, నోముల ప్రవీన్, క్రిష్ణ, అజార్, పాండురంగాచారి, క్రిష్ణ, ఈశ్వర్, సునీల్, మోటె క్రాంతి, అనిల్, సంపత్, రాజు, కిషోర్ పాల్గొన్నారు.

ఆడపిల్లల తల్లులకు సన్మానం

యాదగిరిగుట్ట : పట్టణంలోని పాత గుండ్లపల్లిలోని అంగన్‌వాడీ–1లో శుక్రవారం బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆడ పిల్లలకు జన్మనిచ్చిన తల్లులను సన్మానించారు. కార్యక్రమంలో డీహెచ్‌ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్టు నిఖిత, ఆర్థిక అక్షరాస్యత నిపుణురాలు మనీషా,అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జంగమ్మ, అక్తర్, సునీత పాల్గొన్నారు.